# అక్రమ తవ్వకాలపై పర్యవేక్షణ లోపం ఉండొద్దు

## మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**ప్రజాపక్షం/చెన్నూరు:** చెన్నూరు నియోజకవర్గంలో అక్రమ ఇసుక, మట్టి దందాలపై పర్యవేక్షణ లోపం ఉందని మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా మైనింగ్ ఏడి జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కొల్లూరు సాండ్ రీచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఇసుక రీచ్ లలో పర్యవేక్షణ లోపం ఉంటే ఉపేక్షించబోమని, తన హయాంలో ఎలాంటి అక్రమ ఇసుక దందాలకు తావివ్వబోమని హెచ్చరించారు. అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేసేందుకే కొల్లూరులో సాండ్ రీచ్ ఏర్పాటు చేశామని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనింగ్ ఏడిపై మంత్రి బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఏడి జగన్మోహన్ రెడ్డి, కోటపల్లి తహసీల్దార్ రాఘవేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి





# మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర ఐ.టీ., పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని ప్రాంతంలో మంత్రి శ్రీధర్‌బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు, కమ్యూనిటి హాల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం శివ కిరణ్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున తమ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు చేశామన్నారు. నేడు మరో 317 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎల్ 2 లబ్ధిదారులుగా ఎంపికైన 298 దరఖాస్తులు, ఎల్3 దరఖాస్తులను పరిశీలించి మరో 300 మంది ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేసినందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్1గా ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ అందుకున్న లబ్ధిదారులకు 4 విడతల్లో రూ.5 లక్షల ప్రభుత్వ సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికి రూపాయి ఇవ్వాల్సిన అవసరంలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎటువంటి అవినీతి అస్కారంలేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చిన్న ఫిర్యాదు అందిన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డీవోను ఆదేశించారు. 317 మంది లబ్ధిదారులు మరో 5 నెలల్లో ఇండ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతి వారం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారులు, స్థానిక నాయకులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు. మంథనిలో ఉన్న పేదలందిరికి విడతల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ మరో రెండు మూడు నెలలు నూతన పింఛన్ మంజూరుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని పట్టణంలో రూ.37 కోట్లు ఖర్చు చేసి సీసీ రోడ్లు, డ్రైయిన్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నామన్నారు. రూ.10 కోట్లు ఖర్చు చేస్తూ అని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైయిన్ నిర్మాణాలకు మరో రూ.22 కోట్లు నేడు మంజూరు చేశామన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. మంథని ఆర్టీసీ డిపో నుంచి పాత పెట్రోల్ బంకు వరకు రోడ్డు విస్తరణకై రూ.15 కోట్లు, సెంట్రల్ లైటింగ్‌కు రూ.1.20 కోట్లు, అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు పనులకై రూ.50 లక్షలు, బొక్కలవాగుకు ఇరువైపుల లైటింగ్‌కై రూ.30 లక్షలు, శ్రీపాద కాలనీ నుంచి పోచమ్మ గుడి వరకు రూ.22 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేసుకున్నామన్నారు. మనం చేసే అభివృద్ధి, సంక్షేమమే ఇతరులకు సమాధానంగా ఉండాలన్నారు. రాజకీయంలో వ్యక్తిగతంగా మాట్లాడటం పద్ధతి కాదని మంత్రి హితవు పలికారు. పేద ప్రజలకు శాచురేషన్ పద్ధతిలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులో నూతన పేరు చేర్చుకోవడం కూడ చేయలేదన్నారు. ముందుగా మంథ ని కుచిరాజుపల్లిలో రూ.4.5 కోట్లతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్ నిర్మాణ పనులకు, రూ.20 లక్షలతో నిర్మించనున్న బస్టాండ్, రూ.30 లక్షలతో నిర్మించిన ఈద్గా పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.8.50 కోట్లతో చేపట్టిన వివిధ వర్గాలకు చెందిన 28 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. . అనంతరం కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దారు కుమారస్వామి, సింగ్ రాజేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలకు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ,నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు.కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు.అంతకు ముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ అదనపు కలెక్టర్‌కిషోర్ ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిగరెట్ షాపు యాజమానుల సిండికేట్



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో సిగరెట్లు అమ్మే వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి సిగరెట్ అమ్మకాలను బ్లాక్‌చేస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో సిగరెట్ రేట్లను జీఎస్టీ ద్వారా పెంచుతామని ప్రకటించిన అనంతరం ఇదే అదనుగా పెద్దపల్లి జిల్లాలోని వ్యాపారస్తులు సిగరెట్లను బ్లాక్ చేస్తూ అధిక ధరకు విక్రయిస్తున్నారు. పాన్‌షాపులలో 16 రూపాయలు ఉన్న సిగరెట్ ధర 20 నుంచి 25 రూపాయలకు అమ్మకాలు సాగిస్తుండటంతో సిగరెట్ ప్రియులు ఇంత ధరకు ఎదుకు అమ్ముతున్నారని ప్రశ్నించగా, హోల్‌సేల్ వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, ఎక్కువగా మాట్లాడితే మీకు సిగరెట్లు అమ్మమని ఖరాకండిగా చెబుతున్నారని, గత్యంతరంలేక లాభాలు లేకున్నా, సిగరెట్ అమ్మకాలను కొనసాగిస్తున్నామని వాపోయారు. కాగా, సిగరెట్ తాగే సిగరెట్ ప్రియులు జీఎస్టీ పెంచక ముందే అధిక ధరలకు సిగరెట్ల అమ్మకాలను కొనసాగిస్తూ అక్రమంగా లక్షల్లో ఆదాయం గడిస్తున్న హోల్ సేల్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లా డుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల కు సంబం ధించిన ముసాయిదా ఎలక్టోరల్ రోల్స్ మొదటి జాబి తాను జనవరి 1 వ తేదిన ప్రచురించి, ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు. ఎలక్టోరల్ జాబితా పై వచ్చిన మొత్తం 249 అభ్యంతరాలను పూర్తి స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించామని తెలి పారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాల ప్రకారం వార్డుల వారిగా ఓటర్లను మ్యాపింగ్ చేసి ఎన్నికల సంఘం రీ షెడ్యూల్ నోటిఫికేషన్ ప్రకారం 66 డివిజ న్లకు సంబంధించిన ఫైనల్ ఫోటో ఎలక్టోరల్ రోల్స్ జాబితా జనవరి 12 వ తేది సోమవారం ప్రచురించి నట్టు తెలిపారు. ఎవరైతే అభ్యంతరాలను సమర్పిం చారో వారికి నగరపాలక సంస్థ కార్యాలయం నుండి వాటిని పరిశీలించి పరిష్కరించడం జరిగిందని లేఖ పూర్వకంగా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ప్రచు రించబడిన ఐడిన ఫోటో ఎలక్టోరల్ రోల్స్ తుది జాబి తాను నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు కలె క్టర్ కార్యాలయం, ఆర్డీవో, అర్బన్ ఎమ్మార్వో కార్యాల యాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలి పారు. ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణ కు పూర్తి స్థాయి కసరత్తు చేయడం జరుతుందని తెలి పారు. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ విభాగం అధికార సిబ్బంది, పోలీస్ శాఖ సమన్వయం తో నగరపాలక సంస్థ 66 డివిజన్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి 110 లొకేషన్ లలో దాదాపు 426 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. డివి జన్ వారిగా ఒక్కొక్క పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి పూర్తి స్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఇందులో 14 సమస్యాత్మక, 4 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. జనవరి 13 మంగళవారం రోజు నగరపాలక సంస్థ పరిధిలోని పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించి, జనవరి 14 న వాటి పై అభ్యంతరాలను స్వీకరిస్తా మని తెలిపారు. ప్రధానంగా డివిజన్ వారిగా పోలింగ్ బూత్ ప్రకారం ఫోటో ఎలక్టోరల్ రోల్స్ జాబితా ను తయారు చేసి, జనవరి 16 న పోలింగ్ స్టేషన్ల తుది జాబితాతో పాటు ఫోటో ఎలక్టోరల్ రోల్స్ తుది జాబి తాను ప్రచురిస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల ప్రకారం మిగితా ఎన్ని కల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతుందని కమీషనర్ స్పష్టం చేశారు.

## నూతన కార్యవర్గ ఎన్నిక...



ప్రజాపక్షం/వీర్నపల్లి : మండల కేంద్రంలో గత పది సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ' నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నర్సయ్య, అధ్యక్షులుగా పొన్నం దేవరాజు, ఉపా ధ్యక్షులుగా మోహన్, మోహన్, ప్రధాన కార్య దర్శిగా పర్మాల పర్శరాములు, కోశాధికారిగా గుగులోత్ బాబు, సలహాదారులుగా గజన్, రాజు, మదన్, శ్రీనివాస్, పద్మయ్య, ప్రతాప్‌లు ఎన్నికయ్యారు. మండల ప్రజలు, నాయకులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/చందుర్తి : మండలం లోని మల్యాల గ్రామం లో గ్రామ అభివృద్ధి కమిటీని కార్యవ ర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.చైర్మన్ గా తొగరి గంగాధర్ , వైస్ చైర్మన్ గా బుర్ర శంకరయ్య,జనరల్ సెక్రటరీ గా సిద్దార్థ రాములు, కోశాధికారిగా యేంజాల నరేష్ , అధికార ప్రతి నిధి గా లక్కె బాబు , లీగల్ అడ్వైజర్ గా బోదాసు రమేష్ ,మానిటర్ గా చింతం రాజేశం , డైరెక్టర్లు గా అల్లం మల్లేశం , చింతం గణేష్ , పోతరాజు గంగాధర్ ,గుర్రం గంగాధర్ , నేదూరి శంకర్ ,ముత్యాల నరేష్ , పానుగంటి శ్రీనివాస్ , లింగం పెల్లి మధుసూదన్ లు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మ ఆలయంలో చోరీ

ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలంలో ని ఆచంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆచంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 6న ఉదయం ఆలయ పూజారి ప్రత్యేక పూజలు అనంతరం గుడికి తాళం వేసారు. తిరిగి ఈ నెల 12న త్వరలో జరగబోయే ఎల్లమ్మ పట్నాల సందర్భంగా గుడి దగ్గరకు వెళ్లి చూడగా ఆలయం ప్రధాన గేటు తాళం, తలుపులు పగలగొట్టి గుడిలోని హుండీ తాళ్లం పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లినట్లు గుర్తించారు. హుండీలో సుమారు రూ.30 వేల వరకు నగదు ఉంటుందని అంచనా వేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.

## చైనా మాంజా వాడితే కఠిన చర్యలు ఎస్ఐ వంశీకృష్ణ



ప్రజాపక్షం/గంగాధర : సంక్రాంతి వేళ నిషేధిత చైనా మాంజా ప్రమాదకరమని, దానిని విక్రయించినా, విని యోగించినా కఠిన చర్యలు తప్పవని గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ వేళ నిషే ధిత చైనామాంజా విక్రయాలు, నిల్వ, వినియోగంపై గంగాధర ఎస్ఐ కఠిన ఆంక్షలు విధించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రాణాలకు ముప్పుగా మారిన చైనా మాంజాపై పూర్తిస్థా యిలో నిషేధం అమలులో ఉందని స్పష్టం చేశారు. పక్షు లకు నైలాన్ దారం వల్ల ప్రమాదాలు, ద్విచక్ర వాహన దారులు తీవ్రంగా గాయపడుతున్నారని చెప్పారు. పక్షు లు, మానవజీవాల ప్రాణాలకు పెనుముప్పుగా మారిం దన్నారు. మండల వ్యాప్తంగా చైనామాంజా అమ్మకాల ను అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. షాపులు, గోదాములు నిరంతరం తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి చైనామాంజాను తయారుచేసినా, విక్రయించినా, నిల్వ ఉంచినా, అలాం టి వారిపై చట్టపరంగా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. పతంగి ఎగ రవేసేందుకు కేవలం సాధారణ కాటన్ దారాలను మాత్రమే వాడాలని, విద్యుత్ లైన్ల దగ్గర, రద్దీగా ఉండే రోడ్లు, జనసమూహం ఉన్న ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయవద్దని సూచించారు. విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సం క్రాంతి పండుగను ఎటువంటి ప్రమాదాలు లేకుండా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో నేతల పిలుపు



ప్రజాపక్షం/కరీంనగర్ : రాబోయే మున్సిపల్ ఎన్నిక ల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్ప దండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఘన విజయం వైపు నడిపించా లని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమ లాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ చిం తకుంట బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న కరీంనగర్‌లో జరిగే సర్వం చుల సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ కార్యాచరణపై చర్చించారు. అనంతరం మీడియాతో గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్, జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండిలో గత 45 ఏళ్లలో జరగని అభివృద్ధి జరిగిం దన్నారు. అభివృద్ధి పనులే ఎన్నికల్లో తమ ఆయుధ మని, ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఇంతకాలమైనా చెప్పుకోదగిన అభివృద్ధి జర గలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వి.సతీష్ కుమార్, సుంకే రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్ రావు, కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ జడ్పీచైర్మన్ తుల ఉమ, నగర అధ్య క్షుడు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్‌తో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి పట్టణంలో స్థానిక వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశం ఆధ్వర్యంలో స్వామివివేకానంద 163వ జయంతి ఉత్స వా లు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి సాంబయ్య, కౌన్స లర్లు గంగయ్య, రామక్రిష్ణ, మహేశుని మల్లేశం, క్రిష్ణ, రాజు, తిరుపత, బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ కుమా ర్, కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, దామోదర్, క్లబ్ కోశాధికారి తిరుపతి, క్లబ్ సభ్యులు అంజయ్య, దూస రాము, మావురపు నాగయ్య, ఆంజనేయులు, శ్రీని వాస్, తిరుపతి, శంకర్, పబ్బతి రవి పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ తుది ఓటరు జాబితా ప్రదర్శన

ప్రజాపక్షం/చొప్పదండి : రాష్ట్ర ఎన్నకల సంఘం ఉత్తర్వుల మేరకు చొప్పదండి పురపాలక సంఘానిక సంబంధించిన 14 వార్డులు ముసాయదా ఓటరు జాబితాను సోమవారం మున్సిపల కార్యాలయంలో కమిషనర్ కె.నాగరాజు ప్రదర్శించారు. ఆయన మా ట్లాడుతూ మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ఓటరు జాబితాను రూపొందించిన ప్రదర్శించగా ప్రజల నుంచి అభ్యంతరాలు పరిశీలించి తుది ఓట రు జాబితాను రూపొందించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయ ంలో ప్రజల పరిశీలనార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు

ప్రజాపక్షం/చందుర్తి : భారతదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, కర్మయోగి స్వామి వివేకానందుడి 163వ జయంతి వేడుకలు మండలం లోని మల్యాల గ్రామం లో వివేకా నంద సేవా సమితి ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామం లోని కోటగడ్డ ప్రాంతంలో గల వి వేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించా రు. అనంతరం ఎన్నికైనా గ్రామ పాలక వర్గ సభ్యులను , పాఠశాల స్థాయిలో వివిధ విభాగాలలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మా నించారు.ఈ కార్యక్రమం లో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు బొడ్డు కృష్ణ , చీఫ్ అడ్వైజర్ మదన్ రావు , ఉపాధ్యక్షులు లోకోజు సతీష్ , సర్పంచ్ మందాల శారద అబ్రహం, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ , సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ,పలువురు ప్రజాప్రతి ధులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ టౌన్‌లో

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా ప్రజలకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా నిర్మల్ పట్టణంలోని వివేకానంద చౌక్ లో గల స్వామి వివే కానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయా లని,వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగా లని మహేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,మేడి సెమ్మ రాజు,డా.మల్లికార్జున్ రెడ్డి,ముత్యం రెడ్డి,అచ్యుత్ రావ్,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,తాజా మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి,ఏడిపెల్లి నరేందర్,పట్టణ బీజేపీ నాయ కులు అల్లం భాస్కర్,శ్రీరామోజు నరేష్,పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థుల స్వదేశీ సంకల్ప 2కె రన్

ప్రజాపక్షం/కరీంనగర్ : స్వామివివేకానంద జయంతి సందర్భం గా శ్రీ సరస్వతి శిశు మందిర్ హై – స్కూల్ కరీంనగర్‌లో స్వదేశీ సంకల్ప పరుగు పాఠశాల నుండి కమాన్ వరకు నిర్వహించారు. స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముక్కా హరీష్ బాబు, పాఠశాల సమితి అధ్యక్షుడు చక్రవర్తుల రమణాచారి, పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్ 2కె రన్ ప్రారంభించారు. ముఖ్య అతిథి ముఖ్య హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వాడకాన్ని పెంపొందిస్తూ మన దేశ ఆర్థిక స్థితిని ప్రపంచంలోనే మొదటి స్థానానికి తీసుకెళ్లే విధంగా మనమంతా ప్రయత్నం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు మహేష్, డాక్టర్ జయపాల్, వేణుమాధవ్,పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్య బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి తెలిపారు.

## మహిళలకు చీరల పంపిణీ

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల నియోజకవర్గంలోని మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతీ సంవత్సరం పంపిణీ చేసే చీరలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ సతీమణి మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం పంపిణీ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12 వార్డులలోని ఆడపడుచు లకు సోమవారం తన నివాసంలో చీరలను పెద్దఎత్తున అందజే శారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలేటి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని పట్టణంలోని ఈద్ గావ్,రాంనగర్,సోఫీనగర్ కాలనీల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.ఈ మేరకు కాలనీలోని ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.కాలనీల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,మేడి సెమ్మ రాజు,డా.మల్లికార్జున్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్ సుంకరి సాయి,తో పాటు పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు,పట్టణ బీజేపీ నాయకులు,కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

# నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లాశాఖ ఆద్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ (కరీంనగర్, హుజురాబాద్ తాలూకా)ను సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, వి.శంకరయ్యల ఆద్వర్యంలో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావులు ముఖ్య అతిధులుగా హాజరై ఉద్యోగుల సంక్షేమానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా కోశాధికారి కిరణ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పట్టణ అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్, కార్యదర్శి గుండబోయిన రమేష్, కార్యదర్శి నల్ల శరత్, మాజీ రాష్ట్ర కార్యదర్శి మేకల నరసయ్య, జిల్లా మాజీ కార్యదర్శి సిర కొమురయ్య, సహ అధ్యక్షుడు రాజలింగం, కోశాధికారి మహబూబ్, ఉపాధ్యక్షులు కమల్‌ఖాన్, నాయకులు రవీందర్, పద్మావతి, మధు, రాకేష్, సుగుణ, ఆశిష్, ఎండి బేగ్, శంకరయ్య, అనిత, మంజుల, సుగుణ, ముజీబ్, అహ్మద్‌ఖాన్, సదానందం, దేవేందర్, అరుణ్, కిరణ్ తదితరులున్నారు.



## చొప్పదండి మున్సిపల్ తుది ఓటరు జాబితా ప్రదర్శన



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్ర ఎన్నకల సంఘం ఉత్తర్వుల మేరకు చొప్పదండి పురపాలక సంఘానిక సంబంధించిన 14 వార్డులు ముసాయదా ఓటరు జాబితాను సోమవారం మున్సిపల కార్యాలయంలో కమిషనర్ కె.నాగరాజు ప్రదర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ఓటరు జాబితాను రూపొందించిన ప్రదర్శించగా ప్రజల నుంచి అభ్యంతరాలు పరిశీలించి తుది ఓటరు జాబితాను రూపొందించినట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితాలను కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయంలో ప్రజల పరిశీలనార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్ క్లబ్ మైదానంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ పాలకుర్తి మండలస్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనడం ద్వారా యువతలో మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఆలవడ్తాయన్నారు. మానసిక, శారీరక సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయని, దీనివల్ల పోటీలు ఐపీఎల్ తరహాలో ఉత్కంఠంగా ఉండబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్‌గౌడ్, కొత్తపల్లి సర్పంచి తోట మహేందర్, గుడిపల్లి సర్పంచి కాసర్ల కరుణాకర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంపెల్లి వాసు, గుజ్జుల కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవి లక్ష్మి నర్సయ్య, పాత రవీందర్, ఉప సర్పంచి సారయ్య నాయక్, మాజీ ఉప సర్పంచి బాలగొని కుమార్‌గౌడ్, బదావత్ శంకర్ నాయక్, సంపంగి నర్సింహులు, తలారి శంకర్, పరికిపండ్ల రాము పాల్గొన్నారు.

## గౌడ సర్పంచులకు ఉపసర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా లో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులకు ఉప సర్పంచ్లకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన ఆత్మీయ సత్కారం సిరిసిల్ల రేణుక ఎల్లమ్మ ఏసీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ ఆత్మీయ సత్కారానికి గోప రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 28 సర్పంచులకు ఉప సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గౌడ్ లు అందరు ఏకం కావాలని ఏకం అయితే ఏదైనా సాధించ గలమని అన్నారు. గౌడులు ఏకం అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ సీట్లు గెలుచుకోవచన్నారు. పగలు పట్టింపులకు పోవద్దన్నారు. మనం ఏకమైతే ఎమ్మెల్యే నుండి ముఖ్యమంత్రి వరకు ఎదిగే స్థాయి గౌడ కులానికి ఉందన్నారు. మన ఐకమత్యమే మనకు బలం చేయ కోరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు యాదగిరి గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,, మర్రిపల్లి చక్రవర్తి గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, పులి లక్ష్మి పతి గౌడ్, మల్లు గారి పద్మ నరస గౌడ్, విక్కుర్తి లక్ష్మి నారాయణ గౌడ్, ఎబైరగొని రమేష్ గౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్,తీగల మల్లికార్జున్ గౌడ్, కృష్ణ ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్, అంజా గౌడ్, రాజు గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీధర్ గౌడ్, నాగరాజుగౌడ్ వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గౌడ సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సాధికారత పట్ల ఎన్‌టిపిసి నిబద్ధత




**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి రామగుండంలో నిర్వహిస్తున్న బాలికా సాధికారత మిషన్(జెమ్) శీతాకాల శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. సోమవారం పిటిఎస్ కాకతీయ ఆడిటోరియంలో జరిగిన ముగింపు వేడుకల్లో డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత, ఎన్‌టిపిసి ఈ.డి.(ఆర్అండ్‌టి) చందన్‌కుమార్ సమంతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమాజ అభివృద్ధి, యువత సాధికారత పట్ల ఎన్‌టిపిసి యాజమాన్యం నిరంతరం నిబద్ధతను కనబరుస్తుందని చందన్‌కుమార్ సమంత అన్నారు. ముందుగా ఎన్‌టిపిసి గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమగ్ర అభివృద్ధిని పెంపొందించేందుకు ఈ శిబిరం వారికి ఎంతగానో ఉపయోగపడిందని హెచ్ఆర్ విభాగం ఉన్నతాధికారి బిజోయ్ కుమార్ సిక్దార్ అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులు తాము నేర్చుకున్న అభ్యాసనాలను సృజనాత్మక, సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు.
శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(హెచ్ఆర్) ప్రవీణ్‌కుమార్ చౌదరి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ కమిషనర్ సతీమణి ప్రసవం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం రోజురోజుకు పెరుగుతున్నది. ఐఏఎస్ అధికారులు వారి కుటుంబ సభ్యులు సాధారణ ప్రజలు అత్యుత్తమ సేవలను ప్రభుత్వాసుపత్రిలో పొందుతున్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో సేవలందించడంతో రోజురోజుకు ప్రభుత్వ ఆస్పత్రి సేవలపై పాజిటివ్ దృక్పథం పెరిగిపోతున్నది. ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులకే ప్రాధాన్యమి స్తున్నారు. ఇందుకు విశేషం ఏమిటంటే కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ఐఏఎస్ అధికారి ప్రఫుల్ దేశాయ్ సతీమణి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మాత శిశు కేంద్రంలో పండంటి పాపకు జన్మనిచ్చింది. మున్సిపల్ కమిషనర్ దంపతులు ఆదర్శంగా నిలిచారు. వారిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యాధికారులు సిబ్బంది అభినందించారు. గర్భవతి అయిన మున్సిపల్ కమిషనర్ సతీమణినీ కమిషనర్ ప్రఫులు దేశాయ్ ఆదివారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయించారు. ఉమ్మనీరు తగ్గడంతో ప్రభుత్వ ప్రధానాస్పత్రి మాత శిశు కేంద్రంలో చేర్పించారు. సోమవారం గైనకాలజిస్టుల పర్యవేక్షణలో ఆమెకు ఆపరేషన్ చేశారు. అనుభవజ్ఞులైన గైనకాలజిస్టు నిపుణులైన వైద్య బృందం నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో డెలివరీని విజయవంతంగా నిర్వహించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సతీమణి పండంటి పాపకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి తన సతీమణినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం విశేషం. ఈ పరిణామం తెలంగాణ ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లోనే కాకుండా, ఉన్నతాధికారుల్లోనూ విశ్వాసం పెరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పై ఉన్న అపోహలు తొలగి సామాన్య ప్రజలు మరింత ధైర్యంగా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆస్పత్రి సూపరిండెంట్ వీరారెడ్డి ఆర్ఎంఓ నవీనా వైద్య అధికారులు తదితరులు అభినందనలు తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహానుభావుడు స్వామి వివేకానంద అని పెంబట్ల సర్పంచ్ కోలపాక రాధ రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, తేలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం పాల్గొన్నారు.

### కరీంనగర్‌సిటీలో

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జాతీయ బిసి యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ ఆద్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి సంధర్బంగా జ్యోతినగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక రాష్ట్రంలో జనవరి 12 నుంచి 16 వరకు జాతీయ యువజన ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భారత దేశ ప్రగతి యువ వికాసంతోనే సాధ్యమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన శాఖ సేవ శిక్షణ కార్యక్రమాలు విస్తరించాలని, ప్రతి మండల కేంద్రంలో యువ వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. బిలింగంపల్లి శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు తదితరులున్నారు.

### చొప్పదండిలో

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో స్థానిక వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశం ఆద్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సలర్లు పెరుమాండ్ల గంగయ్య, నలుమాచు రామక్రిష్ణ, మహేశుని మల్లేశం, దండె క్రిష్ణ, రాజన్నల రాజు, ముద్దం తిరుపత, బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎలిగేటి దామోదర్, క్లబ్ కోశాధికారి సిరిపురం తిరుపతి, క్లబ్ సభ్యులు తాటిపెల్లి అంజయ్య, దూస రాము, మావురపు నాగయ్య, పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎంపి

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య తండ్రి ఇటీవల మరణించగా విషయం తెలుకున్న కరీంనగర్ మాజీ ఎంపి బోయిన్ పల్లి వినోద్ కుమార్ సోమవారం కరీంనగర్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ తో కలిసి ఆయన స్వగ్రామం జోగాపూర్ లో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు , నాయకులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఇంగ్లీషు భాషా ఉపాధ్యాయుల అసోసియేషన్ (ఈఎల్‌టిఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. సోమవారం మంచిర్యాల ఆదర్శ పాఠశాల లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జూనియర్ స్థాయి విభాగంలో సమన్విత, భవిత, సీనియర్ స్థాయి విభాగంలో సంజన, సాహిత్యలు ప్రతిభ చాటారని వారిని గైడ్ చేసిన ఉపాధ్యారాళ్ళు దైద సరిత, రమేష్, రజినిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఎంపిక కావడానికి సత్తా చాటారని త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజయం సాధించి తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ బుచ్చన్న అభినందించారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద, లోకమాత జీజీబాయ్ జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.దేశ యువతకు మహా ప్రేరణ, యువత శక్తిని నమ్మిన గొప్ప నాయకుడు, నేటి యువతరానికి ఆదర్శమూర్తి వివేకానందుడని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సునీత, వీడీసీ చైర్మన్ గంగాధర్, మాజీ ఉప సర్పంచి న్యాలం శ్రీనివాస్, వార్డు సభ్యులు రామ్, మహేష్, అశోక్, చంద్రకాంత్, మోహన్, రమేష్, షేక్ హబీబ్, గ్రామ పెద్దలు బాబు, మొగులయ్య, శంకర్ రెడ్డి, జననీ యూత్ ప్రతినిధులు బాలు, మహేష్, శివ గ్రామప్తులు పాల్గొన్నారు.



**మంచిర్యాలటౌన్:** స్వామి వివేకానందుని చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. సోమవారం స్వామి వివేకానందుని జయంత్రి సందర్భంగా మంచిర్యాల కాలేజ్‌రోడ్‌లోని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడువాలని దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంప నలుమూలలు వ్యాప్తి చేసిన మహానుభావుడని కొనియాడారు. భారత దేశ చరిత్రను చాటి చెప్పిన వివేకానందుని ఆశయాలను అనుగుణంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమిరిశెట్టి రాజ్‌కుమార్, బియ్యాల సతీష్‌రావు, ఆకుల అశోక్‌వర్ధన్, తుల ఆంజనేయులు , వెలుమల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నందిపేట్:**నందిపేట్ మండల కేంద్రంలోని వివేకానంద ఏకరాతి శిల్పం వద్ద వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గొప్ప మహా పురుషుడని మన దేశంలో ఆయన జన్మించడం బారతీయుల అదృష్ట మని ప్రపంచ యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన ఆయన చికాగో సమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశ ఆధ్యాత్మిక విలువలను ధర్మ నిబద్దతను ఔన్నత్యాన్ని చాటి ప్రపంచ దృష్టిని భారతదేశం వైపు చూసేలా చేశాడని, జీవితం క్షణికమైనది, లోకంలోని ఆడంబరాలన్నీ క్షణభంగురాలు, ఎవరైతే ఇతరుల కోసం జీవిస్తారో వారు శాశ్వతులవుతారు తక్కిన వారు కేవలం జీవచ్చవాలని ఆయన వర్ణన. మానవ జీవితం విలువను తెలియజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి మండల నాయకులు మచ్చర్ల సాగర్, దమ్మాయి సుధాకర్, కానుగుల సాగర్, మంతెన శ్రీను, భోజేందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని మండల కార్యాలయంల్లో ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీలలో వివేకానంద విగ్రహాల వద్ద స్వామి వివేకానంద జయంతి,యువజ.న ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.అలాగే రాజురలోని వివేకానంద యూత్ సభ్యులు గ్రామ యువకులు గ్రాసమ్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతలను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు తన ఉపన్యాసాల ద్వారా జగతిని జాగృతం చేసిన మహా మేధావి భారతదేశ ఔన్నాత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని మరిన్ని విషయాలు తెలిపారు.అలాగే సర్పంచ్ శ్యామల ముత్త గౌడ్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి దాయకమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని యువత మద్యానికి దూరంగా ఉంటూ తమ లక్ష్యం వైపు అడుగు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల ముత్తగౌడ్,ఉప సర్పంచ్ సు రేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రమేష్,మాజీ ఉ ప సర్పంచ్ ప్రవీణ్ మునిగే గంగాధర్ సరస్వతి వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 16న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 16న శుక్రవారం నిర్మల్ ,ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి తాహెర్ బిన్‌అమ్దాని అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం సీఎం సభ కోసం స్థలాన్ని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు తో కలిసి సోమవారం పరిశీలిచారు.మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.అనంతరం భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వివరించారు.ఇందులో జిల్లా ఇన్చార్జులు చంద్రశేఖర్ గౌడ్,రామ్ భూపాల్,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,పీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ,మార్కెట్ కమిటి చైర్మన్ భీమ్‌రెడ్డి తదితరులున్నారు.

## మొక్కలు ఎండిపోకుండా రెండు సార్లు నీరు పోయాలి



**ప్రజాపక్షం/సిర్పూర్(టి):**సిర్పూర్ (టి) మండలంలోని పరిగాం, కంచర్‌పేట, లోనావెల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీలను, ఇందిరమ్మ ఇళ్లను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా రోజుకు రెండు సార్లు తప్పనిసరిగా నీరు పోయాలని వనసేవక్‌లను ఆదేశించారు. ఏపిఓ చంద్రయ్యతో కలిసి ఆయన నర్సరీల్లో స్థానికంగా విత్తనాల సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించి, మొక్కల సంరక్షణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలు, నిర్మాణ పనుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండలం పోన్కాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్‌కు చెందిన నారపాక శ్రీను అనే అనాథ అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియలకు ఎవరు ముందుకు రాకపోవడంతో పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వార్డు సభ్యులు ముడుగు ప్రవీణ్ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీను సోమవారం మృతి చెందారు. అనాథ కావడంతో అంత్యక్రియలకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ విషయం తెలుసుకున్న ముడుగు ప్రవీణ్ స్పందించి మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు.

ఫోటో 12 నిర్మల్ 20

# సిసి కెమెరాలతో నేరాల నివారణ సాధ్యం

### జిల్లా ఎస్‌పి నితిక పంత్




**ప్రజాపక్షం/కేరమేరి:**గ్రామాల్లో భద్రతను మరింత పటిష్టం చేయడంలో, నేరాలను నివారించడంలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్‌పి నితిక పంత్ అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండల కేంద్రం, అనార్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కెమెరాల ద్వారా కేరమేరి మండల కేంద్రంతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలపై నిఘా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అనంతరం అనార్ పల్లిలో 50 ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సిసి కెమెరాలు ఎంతో సహాయపడతాయని, ప్రజల సహకారంతో గ్రామాలను నేరరహితంగా మార్చవచ్చని పేర్కొన్నారు. వ్యాపారస్తులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేరమేరి ఎస్ఐ మధుకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో నీటి సమస్యను పరిష్కరించిన డిసిసి చైర్‌న్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ మోడల్‌స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులకు నీటి సమస్య నెలకొంది. ఈ విషయాన్ని విద్యార్థులు, అద్యాపకబృందం స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు విన్నవించడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ సహకారంతో సోమవారం బోరుబావి తవ్వకం చేపట్టారు. దీంతో అద్యాపకబృందం, విద్యార్థులు ఎమ్మెల్యేకు, డీసీసీ చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచు లక్ష్మయ్య, ఉపసర్పంచు రవీంధర్, ఆర్‌డబ్లుఎస్ ఏఈ సుమలత, నాయకులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా సర్పంచ్



**ప్రజాపక్షం/మామడ:**గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి ముందుగా వాటిని పరిష్కరిస్తామని మామడ మండలంలోని ఆరెపల్లి సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. నూతనంగా నిర్మించబోయే అంగన్వాడీ మహిళా భవనాలకు తీర్మానించారు. ప్రధాన వీధుల గుండా తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామానికి బస్ సౌకర్యం, నెట్వర్క్ సమస్యను పరిష్కరించాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు 66 ఫీట్లకు తగ్గకుండా చేపట్టాలి

### ఎస్‌సి, ఎస్‌టి, బిసి జెఎసి నాయకులు సిద్ధి రమేష్



**ప్రజాపక్షం/చెన్నూరు :**చెన్నూరు పట్టణ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పును 66 ఫీట్లకు తగ్గకుండా చేపట్టాలని, కొందరి వ్యాపారుల స్వలాభం కోసం సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఎస్‌సి, ఎస్‌టి, బిసి జెఎసి నాయకులు సిద్ధి రమేష్ అన్నారు. చెన్నూరు ప్రెస్ క్లబ్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి జెఎసి చెన్నూరు ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో రోడ్డు వెడల్పుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సిద్ధి రమేష్ మాట్లాడుతూ ప్రజా సౌకర్యార్థం వాస్తవానికి 80 ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేయాల్సి ఉండగా, వ్యాపారుల ఒత్తిడి మేరకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికారులు 66 ఫీట్లకు కుదించారని గుర్తుచేశారు. అయితే దానిని కూడా వ్యతిరేకిస్తూ వ్యాపారులు 40 ఫీట్లకు కుదించాలని కోరడం సమంజసం కాదని హితవు పలికారు. బడా వ్యాపారులు ట్రాఫిక్ సమస్యలను, ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా రోడ్డు పైనే లోడింగ్, అన్లోడింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వ్యాపార సముదాయాల్లో పార్కింగ్ స్థలం లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుకైన రోడ్ల వల్ల పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదని, కేవలం ఇరవై మంది వ్యాపారుల కోసం లక్షలాది మంది ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని కోరారు. అవసరమైతే వాడవాడలా తిరిగి ప్రజల అభిప్రాయాలు సేకరించి మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల ప్రజలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొటేషన్లను పర్యవేక్షించిన దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం సీల్డ్ కొటేషన్లను సోమవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల పర్యవేక్షించారు. మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్ల కోసం ఈ సీల్డ్ కొటేషన్ల ప్రకటన ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల పర్యవేక్షించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తక్కువగా ఉన్న కొటేషన్లు రంగులు 95,300, క్యూలైన్లు 38,000, లైటింగ్ సౌండ్ సిస్టం 78,000, పువ్వుల అలంకరణ 24,116, టెంట్స్ 35,000 లు కొటేషన్లు రాగా వాటిని దేవాదాయ శాఖ అధికారుల ఆమోదం కోసం పంపడం జరుగుతుందని అధికారిణి కమల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టల పెద్దలు పాల్గొన్నారు.

## ఎంపిజె క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టౌన్ సిఐ



ప్రజాపక్షం/కాగజ్ నగర్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) క్యాలెండర్‌ను టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఎంపిజె బృందం సభ్యులు టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. సమాజంలో శాంతి, సోదరభావం, న్యాయం వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఎంపిజె చేపడుతున్న కార్యక్రమాలకు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ నిదర్శనమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకారం అందించిన సిఐకి బృంద సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో శాంతి, న్యాయం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## విర్దండిలో కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/కౌటాల : కౌటాల మండలం విర్దండి గ్రామంలో మహదేవ్ క్రీడా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను సర్పంచ్ పర్చాకే వనిత, బిఆర్ఎస్ నాయకులు హర్షద్ హుస్సేన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువకుల్లో శారీరక దారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో దాదాపు 30కి పైగా జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే క్రీడాకారులకు రాత్రి బస, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెందోర్ కాశిదాస్, మాజీ ఉప సర్పంచ్ బండు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండు పటేల్, మాజీ ఎంపిపి విశ్వనాథ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/నిజామాబాద్: ఉచిత చేప పిల్లల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకుని గంగపుత్రులకు న్యాయం చేయాలని గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షులు పల్లికొండ నర్సయ్య కోరారు. ఈ మేరకు ఫిషరీస్ ఏడి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేసి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళారుల వ్యవస్థను తొలగించి కాంట్రాక్టర్లతో కుమ్మకైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ధర్పల్లి మండలం ప్రాజెక్టు రామడుగులో చాలా మంది గంగపుత్రులు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. చేపల పంపిణీ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో గంగాదాసు, మురళి, శ్రీధర్, రమేష్, నారాయణ పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్ల జోలికొస్తే సహించేది లేదు



ప్రజాపక్షం/నిజామాబాద్: హిందు దేవుళ్ల జోలికొస్తే సహించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని హామీలు నెరవేర్చకుండా కార్పోరేషన్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఎద్దేవా చేశారు. సోమవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశం, ధర్మం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. నిజమైన సెక్యులర్ పార్టీ బీజేపీ మాత్రమేనని, కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలందిస్తున్న పార్టీ బీజేపీ మాత్రమేనన్నారు. ఓడిన కాంగ్రెస్ అభ్యర్థికి పది కోట్లు కేటాయించారని, ఇప్పటివరకు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో తెలుపాలన్నారు. అర్బన్‌ను 500 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు కాపీ కొడుతున్నారన్నారు. దేశంలో సీడీపీ ఫండ్ ఇవ్వని రాష్ట్రం ఏది లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని ఇలా వ్యవహరిస్తుందన్నారు. ఫండ్ లేకుండా గ్రామాలకు ఎలా వెళ్లాలని 26 నెలలుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అడగడం విడ్డూరమన్నారు. అర్బన్‌లో ముఖ్యమైన అంశాలపై ఫోకస్ పెట్టి సమస్యలపై సిఎంకు, మంత్రులకు ఇప్పటివరకు అనేక ఉత్తరాలు రాశారని ఒక్కదానికి కూడా సమాధానం లేదన్నారు. టీఆర్ఎస్ పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వటంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గానికి 3500 ఇళ్లు అని చెప్పి సగం కూడా సాంక్షన్ చేయలేదన్నారు. హిందూ దేవతలు అలుకగా దొరికారా, హిందూ దేవుళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీజేపీ నాయకులు ఎన్. లక్ష్మీ నారాయణ, లక్ష్మీ నారాయణ, జ్యోతి,రాజు, ప్రమోద్, ప్రభాకర్, వేణు, కిషోర్, రాఘవేందర్, మల్లేష్‌యాదవ్, వీరేందర్, హరీష్‌రెడ్డి, కార్తీక్, మధు, భాస్కర్, విజయ్, వినోద్, పాల్గొన్నారు.

## పురపాలికలో బిజెపి జెండా ఎగరేద్దాం..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలవాలని పురపాలికలో పీఠం సాధించాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు.సోమవారం ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసారు.తను మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,త్వరలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికెషన్ రానున్న నేపథ్యంలో కౌన్సిలర్ ఆశావాహులు ఇంటింటికి వెళ్లి కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశానికి చేస్తున్న సేవలను వివరించాలని,ప్రతి ఒక్కరు బిజెపి సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకు సాగాలని,పార్టీ నిబంధన దాటితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఖానాపూర్ మున్సిపల్ లోని 12 వార్డులను కైవసం చేసుకుని ఖానాపూర్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేద్దామని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కౌన్సిలర్ వార్డులో బిజెపి పార్టీ ఆధిష్టానం సర్వేల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని,ఆశావాహులు వార్డులో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మదిరే శ్రీనివాస్,మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు సురేందర్,రమేష్,బిజెపి ఎస్సీ సెల్ నాయకులు దాసరి శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.

## భూమి ఖాబ్జా చేసే వారిపై చట్ట రీత్యా చర్య



ప్రజాపక్షం/తానూర్ : ఎస్సీ సమాజానికి కేటాయించిన బుద్ధ విహార భూమిపై కబ్జా చేసే వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపఅధ్యక్షుడు నారాయణ వాగ్మరే,సోమవారం తానూర్ తహసీల్దార్ మహేందర్ నాథ్‌కు బుద్దా అంబెడ్కర్ బదల్ ప్రొటెక్షన్ కమ్ ఫైనాన్స్ సొసైటీ సభ్యులు,బొంద్రట్,గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు.బొందట గ్రామంలో ఎస్సీ వాడ నీళ్ల బావి స్థలం మూత పడటంతో,గత కొన్ని సంవత్సరాలుగా వాడుకోవడంతో,అట్టి భూమిని బుద్ధ విహార్ కోరకు గ్రామ పంచాయతీ సభ్యులు,2023 జూన్ నెలలో గ్రామసభ నిర్వహించి,తీర్మానం పాస్ చేసి బుద్ధ విహార్ స్థలాన్ని కేటాయించి,సర్టిఫికెట్ ఇవ్వగ,ఇప్పుడు ఎన్నుకోబడ్డ సర్పంచ్,సెక్రటరీ ఈ భూమి మీకు ఇవ్వము అంటూ,ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే,గ్రామపంచాయతీ సభ్యులు అన్యాయంగా అక్రమంగా,ఆ భూమి పైన సెక్రటరీ ద్వారా అంగన్వాడీ,భూమిగా ప్రకటిస్తూ ఖాబ్జాచేసే ప్రయత్నం చేసిన,వారిపై చట్ట పరమైన చర్య తీసుకోని,మా భూమి మాకు కేటాయించి మాకు న్యాయం చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది దేవిదాస్ హస్పే,గిరిధర్ జంగ్మె,గంగాధర్ జాదే,రాజారాం దాసరి,లక్ష్మణ్ హట్టేరావు,శంకర్ ధగె,గజఘటే గంగాధర్,రాహుల్ సొంకాంబ్లే,గజఘటే మనోహర్,లో ఖండే పంచాశిలా,గజఘుటే సాగర్ బాయి బౌద్ధ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం నియోజకవర్గంలోని 78 మంది లబ్ధిదారులకు రూ.33.79 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నే,నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు.ప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ హాజీ,సోమ భీమ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి,నిర్మల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షుడు,గ్రామ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శారీరక,మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం..

ప్రజాపక్షం/కుంటాల: శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని తహసిల్దార్ కమల్ సింగ్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని కేసీఎల్ క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,ఆటలు శారీరక దృఢత్వానికి,మానసిక ప్రశాంతతకు విజయం సాధించేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.క్రికెట్ పోటీల్లో గెలుపోటములు,సహజమని,అయితే క్రీడాకారులు ప్రదర్శించే క్రమశిక్షణ, పట్టుదల, క్రీడా స్ఫూర్తి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్, ఉపసర్పంచ్ పరికిపండ్ల వెంకటరమణ,మాజీ సర్పంచ్ జుట్టు మహేందర్,కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో వైభవంగా వసంత పంచమి వేడుకలు..

ప్రజాపక్షం/బాసర: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే అమ్మవారి జన్మదిన మహోత్సవాలైన వసంత పంచమి వేడుకలకు ముహూర్తం ఖరారైంది.ఈ ఏడాది జనవరి 21వ తేదీ బుధవారం నుండి 23వ తేదీ శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించాలని దేవస్థాన వైదిక కమిటీ నిర్ణయించింది.ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు,గోడ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి కొండా సురేఖను ఉత్సవాలకు విచ్చేయాల్సిందిగా ఆలయ అధికారులు అధికారికంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాసర ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో)కట్టా అంజనా దేవి,ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి,వేద పండితులు అరుణ్ శర్మ పాల్గొన్నారు.

## 19వ తేదీ కార్మిక కర్షక మైత్రినీ జయప్రదం చేయండి..

ప్రజాపక్షం/దిలావర్‌పూర్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ నా జరిగే కార్మిక కర్షక మైత్రిని జయప్రదం చేయాలని సోమవారం రోజున మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్,జిల్లా నాయకులు అవర్గముత్యం,భుక్య విలాస్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు రైతులకు కార్మికులకు నష్టం చేసేటటువంటి కొత్త కొత్త చట్టాలను తీసుకు వస్తుంది. కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలి అని కోరుతూ 19న జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రెస్ మీట్‌లో తెలిపారు.

## చైనా మాంజా కోసం తనిఖీలు

ప్రజాపక్షం/నందిపేట్: నందిపేట్ మండలంలో సోమవారం కిరాణం దుకాణాలను ఎస్ఐ శ్యామ్‌రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు జరిపారు. చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు సంక్రాంతి పండగ గురించి పతంగులు ఎగురవేయడానికి చైనా మాంజా వాడుతున్నారని ఫిర్యాదులు పోలీసులకు రావడంతో ఈ తనిఖీలు జరిపారు. విక్రయదారులు చైనా మాంజా అమ్మవద్దని కేసులు చేస్తామని ఎస్ఐ అన్నారు.

## వివేకానందుడి ఆశయ సాధనకు కృషి

ప్రజాపక్షం/బోధన్: స్వామి వివేకానందుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు అన్నారు. సోమవారం వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 163వ స్వామి వివేకానంద జయంతిని నగర అధ్యక్షులు పైసా వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానందుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు ఉక్కు నరాలు కలిగిన వజ్ర సంకల్పం కలిగిన యువతీ యువకులు దేశ నిర్మాణంలో పని చేయాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల శివ యాదవ్, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతోనే చీఫ్ మినిస్టర్ కప్

### ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారికెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతోనే చీఫ్ మినిస్టర్ కప్ అని,సీఎం కప్–2026 పోటీలను అందరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్–2026 కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీగా నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలుత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ముగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు.క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఎమ్మెల్యే వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే హైదరాబాద్ కు క్రీడాకారుడు మెస్సిని తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతను, క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చీఫ్ మినిస్టర్ కప్–2026 పోటీలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని వినతి



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరి క్రాస్ రోడ్డులో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి.యాకూబ్‌లు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని గోపాలగిరి క్రాస్ రోడ్డులో నిర్మించిన 280డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ వాటిని పంపిణీ చేయడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పేదలందరిని కలుపుకొని దశలవారిగా అనేక పోరాటాలు చేస్తే సీపీఎం పార్టీ నాయకులు పేదలపైన నిర్బంధం చేసి పార్టీ నాయకులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. తొర్రూరు తహశీల్దార్ శ్రీనివాస్‌కు పేదలందరూ కలిసి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, టి.రవి, అమీర్, జి.సాయిలు, శ్రీను, ధర్మయ్య, వరలక్ష్మి, శ్రీలత, అమీనా, రాధా, నాగమణి, మంజుల, షమీనా, పద్మ, స్వాతి, నాగమణి, కవిత, రాణి పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79మంది అర్హులైన లబ్ధిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యసశ్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి పథకాలను అమలు చేస్తూ ఆసరగా ఉంటున్నారని చెప్పారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు చూడాలన్నారు. ఎలాంటి మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ నజీముద్దీన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజాపక్షం నూతన క్యాలెండర్ తాహసిల్దార్ నాగ భవాని డిప్యూటి తాహసిల్దార్ కోమలకలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా తాహసిల్దార్ నాగ భవాని మాట్లాడుతూ ప్రజలకు అత్యంత కచ్చితంగా సమాజంలో జరుగుతున్న సమస్యలను ప్రభుత్వానికి తెలిపే విషయంలో ప్రజాపక్షం పత్రిక ముందుంటుందని అమే అన్నారు.ఉదయం లేవగానే ప్రతి ఒక్కరిని పలకరించేది న్యూస్ పత్రికలని అందులో ప్రజాపక్షం మంచి కంటెంట్ గల వార్తలను ప్రచురిస్తుందని ఆమే కొనియాడారు.ఈకార్యక్రమంలో ప్రజాపక్షం గూడూరు రిపోర్టర్ కుందూరు కరుణార్ రెడ్డి దిశ రిపోర్టర్ నవనీత్ తదితరులు పాల్గోన్నారు.

# దేశ ఔన్నత్యానికి యువత పాటుపడాలి

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ




**ప్రజాపక్షం/మహాదేవపూర్;** దేశ ఔన్నత్యానికి యువత పాటుపడాలని,మనిషి జీవితంలో సమయం అత్యంత విలువైనదని దీనిని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడల ముగింపు కార్యక్రమలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు ప్రథమ బహుమతి 20 వేలు,రెండవ బహుమతి 10 వేలు రూపాయలు నగుదు బహుమతులను అందజేసారు.అనంతరం డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూళనలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను విజయవంతం చేసిన క్రీడాకారులు,నిర్వహణ కమిటీ సభ్యులు,పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు.యువత దురల్వాట్లకు దూరంగా ఉండి చదువుకుని భవిశ్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు.యువత ఉన్నతికి పోలీసు శాఖ అనేక కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా క్రికెట్ పోటీలను నిర్వహించామని అన్నారు.యువత సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.యువత దుర్వ్యసనాలకు పాల్పడకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మాసోత్సవాలు నిర్వహిస్తోందని రోడ్డు భద్రతా నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అలాగే యువత మొబైల్ ఫోన్లకు అలవాటు పడి శారీరక మానసిక ఉల్లాసాన్ని కోల్పోతున్నారని విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించి శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందాలని అన్నారు.మోబైల్ ఫోన్లకు అలవాటు పడి సైబర్ మోసాలకు గురౌతున్నారని సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండి ఆర్థికంగా నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త పడాలని అన్నారు.ఖాళీగా ఉండకుండా భవిశ్యత్తుకు బాగుకోసం ఏదైనా పని చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సహాయం అందించడంతో రివార్డుతో పాటు ఎదుటివారి ప్రాణాలు కాపాడినవారమౌతామని అన్నారు.యువత కోసం గ్రందాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబును ఈ సందర్భంగా కోరారు.అనంతరం జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ జాతీయ యువజనోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించిడం అభినందనీయమని,స్వామి వివేకానంద పనాతన ధర్మం, సర్వమతాల సారాంశం ఒక్కటే అని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.అలాగే క్రీడా మైదానం సర్వమతాల సమ్మేళనానికి చిహ్నమని,క్రీడా మైదాంలో అందరూ కలిసి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తారని అన్నారు.యువత పెడదోవ పట్టకుండా పోలీసు శాఖ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని,మేముసైత యువతను సన్మార్గంలో నడిపించడానికి చేయూతనందిస్తామని ముందుకు వస్తున్న పోలీసు శాఖను అభినందించాలని అన్నారు.యువత ఉన్నతంగా ఎదగడానికి పోలీసు శాఖ పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తోందని అన్నారు.అలాగే వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఐదు మండలాలలోని 25 గ్రామాలలో వాలీబాల్ కిట్లను అందించడం అభినందనీయమని అన్నారు.సిఐ వెంకటేశ్వర్ రావు మిత్రుడు వినోద్ విదేశాలలో స్థిరపడి గ్రామీణ ప్రాంత క్రీడాలకుల కోసం వాలీబాల్ కిట్లు అందజేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు.అనంతరం సిఐ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత తనకు తెలియకుండా చట్ట విరుద్ధమైన పనులు చేసి తనకు తెలిసేలోగా బాధపడాల్సి వస్తుందని చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్త పడాలని అన్నారు.క్రీడా స్ఫూర్తితో పాటు స్నేహభావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు నిర్వహిస్తే యువత చెడు మార్గాలను అనుసరించకుండా నివారించే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,మహాదేవపూర్,పలిమెల, ఎస్సైలు పవన్ కుమార్,సాయి శశాంక్,రమేష్, క్రీడాకారులు,ప్రజలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన వంగర సర్పంచ్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** వంగర గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన గజ్జల సృజన రమేష్, ఎన్నికల్లో గెలిచిన కేవలం నెల రోజుల్లోనే గ్రామ ప్రజల సమస్యలపై స్పందిస్తూ నాలుగో వార్డ్ లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు.నాలుగో వార్డ్ లో ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే, సర్పంచ్ గజ్జల సృజన రమేష్ తన సొంత నిధులతో బోరు వేయించారు.ఈ బోరు ద్వారా ప్రస్తుతం స్థానిక ప్రజలకు నీటి సమస్య తీరుతున్నందుకు వార్డ్ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల మౌలిక సదుపాయాలే తన మొదటి ప్రాధాన్యత అని, వంగర గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, వార్డ్ మెంబర్లు కాల్వ అంజలి, గజ్జల రమేష్, మారం సతీష్, శ్రీరామోజు మొండయ్య ,బత్తిని రజిత,రఘు నాయకుల మహేష్, గ్రామ పెద్దలు రఘు నాయకుల వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి,నల్లగోని ప్రభాకర్ గౌడ్, గజ్జల సంజీవ్, రోడ్డ అజయ్, మరి దేవరాజ్, కాల్వ సంపత్, బత్తిన అశోక్,బల్ల రాజేష్,బత్తిని మొండయ్య,స్థానికులు పాల్గొన్నారు.

## అయోధ్యపురంలో షటిల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో షటిల్ టోర్నమెంట్ అయోధ్యపురం బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13.14.15వ తేదీల్లో జరగనున్నాయని బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.అందుకుగాను ఎంట్రి ఫీజుగా 500 రూపాయలు కట్టాలని ఇందుకోసం మొదటి బహుమతిగా 10.116 షీల్డ్ రెండొవ బహుమతిగా 5116 షీల్డ్ టోర్నమెంట్‌లో బెస్ట్ టీం కి వారికి 2016 షీల్డ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మ్యాచ్‌లు జరిగే సమయం ప్రతి రోజు సాయంత్రం 6.00 నుండి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈఅవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.